*Hearty Congratulations !*

# Mr. R. Vasanth Kumar

## Roll No. 14131A0279, EEE, 2018 Pass out

## for securing 170th rank in the UPSC CIVIL SERVICES EXAMINATION, 2020


ఈనాడు

epaper.eenadu.net


### ఔరా.. అన్నదమ్ములు!

ఈనాడు, అమరావతి, ఈనాడు డిజిటల్, ఏలూరు: అకుంఠిత దీక్ష..కఠోర శ్రమ.. గురితప్పని లక్ష్యం ఆ అన్నదమ్ములను సివిల్స్‌లో సత్తాచాటేలా చేసింది. శుక్రవారం ప్రకటించిన సివిల్స్ తుది ఫలితాల్లో పశ్చిమగోదావరి జిల్లా గుండుగొలనుకు చెందిన అన్నదమ్ములు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అన్నయ్య రాళ్లపల్లి జగత్‌సాయి 32, తమ్ముడు వసంత్ కుమార్ 170వ ర్యాంకులతో మెరిశారు. వీరి తండ్రి భీమేశ్వరరావు విద్యుత్తుశాఖ ఏఈగా ఏలూరులో విధులు నిర్వహిస్తున్నారు. తల్లి అనసూయ గృహిణి.

### ప్రయత్నంలో ఓడిపోలేదు

రాళ్లపల్లి జగత్‌సాం రాయవేలూరు విట్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విప్రోలో ఉద్యోగం వచ్చింది. ఏడాది పాటు పుణే, చెన్నైలో ఉద్యోగం చేసినా సంతృప్తి అనిపించలేదు. దీంతో ఉద్యోగానికి రాజీనామా చేశారు. సివిల్స్ సాధనే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఈ విజయానికి ముందు నాలుగుసార్లు వైఫల్యాలు వెక్కిరించినా వెన్నుచూపలేదు. హైదరాబాద్, దిల్లీల్లో శిక్షణ పొందారు. రోజుకు 10-12 గంటల చదివారు. చదివిన అంశాలను తమ్ముడు వసంత్‌కుమార్‌తో చర్చించేవారు. చిన్నతనం నుంచి అన్నయ్యకు తల్లిదండ్రులు కలిగించే ప్రేరణతోనే వసంత్‌కుమార్ స్ఫూర్తిపొందారు. విశాఖ గాయత్రి విద్యాపరిషత్తులో ఇంజినీరింగ్ చేశారు. అది పూర్తికాగానే అన్నయ్య దిల్లీలో శిక్షణ తీసుకుంటున్న చోటే చేరారు. స్వతహాగా సివిల్స్‌పైన ఉన్న మక్కువ, కష్టపడేతత్వం, అన్నయ్య అనుభవం ఇలా అన్ని వసంత్‌కు కలిసొచ్చాయి. దీంతో రెండో ప్రయత్నంలోనే 170వ ర్యాంకుతో విజేత నిలిచారు.



తల్లిదండ్రులతో జగత్‌సాయి, వసంత్‌కుమార్ (సూట్ వేసుకున్న వ్యక్తి)

### నమ్మకమే గెలిపిస్తుంది

సివిల్స్ సన్నద్ధత సమయంలో ఎక్కువ సార్లు వైఫల్యాలు వచ్చినప్పుడు నిరాశ కలిగేది. కానీ సాధించగలం అన్న నమ్మకం మాత్రం ఎప్పుడు సన్నగిల్లలేదు. అమ్మానాన్నలే మాకు పెద్ద ప్రేరణ. ప్రజలకు సేవ చేయడానికి ఇంతకు మించిన అవకాశం లేదని అమ్మ చెప్పిన మాటలే మమ్మల్ని నడిపించాయి.

—రాళ్లపల్లి జగత్‌సాయి, వసంతకుమార్